విశాలాంధ్ర
విశాఖపట్నం
బుధవారం 4, సెప్టెంబర్, 2024
పేజి నెం. 5

ఏఐటీయూసీ జాతీయ సమితికి జిల్లా సమితి రూ.50,000లు వితరణ

విశాలాంధ్ర - గాజువాక: ఉక్కు నగరంలో జరుగుతున్న ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు సందర్భంగా ఏఐటీయూసీ విశాఖ జిల్లా సమితి, ఏఐటీయూసీ జాతీయ సమితికి రూ.50,000లు వితరణ అందజేసింది. జాతీయ సమితి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్‌జీత్ కౌర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్‌లకు ఈ మొత్తం నగదు రూపంలో చెల్లించింది. నగదును విశాఖ జిల్లా కార్యదర్శి జి.ఎస్.జె.అచ్యుత్‌రావు, జిల్లా నాయకులు మసీనారావు, బూసి వెంకటరావు, కసిరెడ్డి సత్యనారాయణ, కెంగువ అచ్యుత్‌రావు తదితరులు ఈ విరాళాన్ని సమావేశం వేదికపై అందజేశారు.

వరద బాధితుల సహాయానికి గీతం విద్యా సంస్థల స్పందన

విశాలాంధ్ర - మధురవాడ: 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 3 లక్షల మందికి పైగా ప్రజలు వరదలతో విజయవాడ అతలాకుతలం అవుతోంది. బాధిత ప్రజలను ఆదుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన వంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. వరద బాధితులకు 50,000 భోజనం అందించడానికి గీతం కట్టుబడి ఉంది. అవసరమైతే మరిన్ని పంపబడతాయి. సహాయక చర్యలను అందించడంలో విజయవాడ ప్రజలకు, ప్రభుత్వానికి అండగా నిలవాలని గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ సూచనల మేరకు గీతం విశ్వవిద్యాలయం తొలివిడతగా 50 వేల మంది వరద బాధితులకు ఆహారం వంపిణీ చేస్తోంది. ఈ ఆపత్కాల సమయంలో మానవతా దృక్పథంతో ప్రజలకు అండగా నిలవాలని, చేతనైనమేర సహాయాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఈ సందర్భంగా శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు.

పోరు బాటే కర్తవ్యం...!

శ్రేణులకు జాతీయ నేత రామేంద్రకుమార్ దిశా నిర్దేశం
ముగిసిన ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనం

విశాలాంధ్ర - గాజువాక: జాతీయ స్థాయిలో ఏఐటీయూసీ దేశం మనుగడకు శ్రమిస్తుందని ఆ యూనియన్ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ రామేంద్ర కుమార్ అన్నారు. వందేళ్ల చరిత్రలో ఏఐటీయూసీ పోరాట పటిమను ఎంతో శ్లాఘించాల్సిన విషయం మనం గుర్తుంచుకోవాలని చెప్పారు. కాల గమనంలో వచ్చే మార్పులను, సవాళ్లను యూనియన్‌కు ఎదుర్కొనే శక్తి శ్రామికులేనని తెలిపారు. శ్రామిక బలంతో మన కార్యాచరణ ముందు తరాలకు భవిష్యత్‌గా ఉంటుందని భరోసా ఇచ్చారు. కధన రంగంలో కదం తొక్కడానికి మనం సంసిద్ధులుగా ఉండాలని రామేంద్ర కుమార్ ఈ సందర్భంగా శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉక్కు నగరం గురజాడ కళా క్షేత్రంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జనరల్ కౌన్సిల్ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిబద్ధతతో పని చేస్తుందని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో యూనియన్ సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళు తుందని భరోసా ఇస్తూ, నిరుత్సాహ పడ వద్దని అన్నారు. ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు సంక్షోభంపై తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేశారు. ఐదారేళ్లుగా ప్లాంట్ కార్య నిర్వహణ, లోప బూయిష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు సకాలంలో జీత భత్యాలు అందక ఆర్థిక ఇబ్బందులను కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న విషయాలు విశ్లేషించారు. ముగింపు సభలో ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రవీంద్రనాథ్, జి.ఓబులేసు, ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కోశాధికారి బీవీవి కొండలరావు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె.అచ్యుతరావు, డాక్టర్ బి.వెంకటరావు, స్టీల్ ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, కె.సత్యాంజనేయ, మసేన్‌రావు, జె.రామకృష్ణ, కె.రాజబాబు, తాండ్ర కనకరాజు, డొక్కా నర్సింగరావు, టి.ఎస్ ఎన్. ఎస్.మోహన్ బాబు, జి.ఆనంద్, డి.దేముడు, చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దళారీల చేతుల్లో నలిగిపోతున్న మెడికల్ కాంట్రాక్టు కార్మికులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రభుత్వ ఆసుపత్రిల్లో, వైద్య కళాశాలలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ మొదలైన కాంట్రాక్టు వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న హాస్పిటల్స్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్, డీసీహెచ్‌ఎస్‌లు కాంట్రాక్టర్లు చేత పెరిగిన జీతాలు, పిఎఫ్ డబ్బులు, ఈ.ఎస్.ఐ కార్డులు ఇప్పించకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ ఆగ్రహం మండి పడ్డారు. మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో విశాఖపట్నం జె.సి.ఎల్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్స్‌లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్క చేయకుండా పనులు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు జీవితాలను జగన్ ప్రభుత్వం కాంట్రాక్ట్ దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వనప్పుడల్లా రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని వండగల్లో కూడా పస్తులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ బుగత అశోక్ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులు శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలు అయి వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి, ఏఐటీయూసీ పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్.కుమార్, విశాఖ, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల యూనియన్ ప్రధాన కార్యదర్శి కోన లక్షణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండి మంచి నడవడిక అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - పెందుర్తి: విద్యార్థులు పాఠశాల దశ నుండే మంచి నడవడిక అలవర్చుకోవాలని పెందుర్తి ఎస్ఐ అసిరితాత ఉద్బోధించారు. పెందుర్తి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెడు వ్యసనాలు, దాని పర్యా వసనాలపై ఆయన అవగాహన కల్పించారు. చెడు స్నేహితులకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు కారాదని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు.

63వ వార్డులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 63వ వార్డులో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాపిం చకుండా ఉచితంగా వైద్యం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనిని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ నూతన సీఎండీగా శక్తిమణి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ సీఎండీ పోస్టుకు న్యూఢిల్లీలో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్కోర్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్.శక్తిమణి ఎంపికయ్యారు. ఈ పోస్టుకు దుర్గాపూర్ స్టీల్‌ప్లాంట్ ఈడీ దీప్తెందు కూడా ఇంటర్వ్యూకి హాజరు కాగా అర్హతులను బట్టి శక్తిమణిని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు ఎంపిక చేసింది. కాగా ప్రస్తుత సీఎండీ ఆమిత్ బట్ నవంబర్ 31వ తేదికి రిటైర్ అవుతున్నారు.

విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖపట్నం స్టీలుప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని సొంత గనులు కేటాయించి సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది కార్యకర్తలతోపాటు విశాఖ ఉక్కు కార్మికులు విశాఖ నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీలు ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి అని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్జిత్ కౌర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉక్కు నాయకులు డాక్టర్ బూసి వెంకటరావు, యేల్లేటి శ్రీనివాసరావు, జి.ఆనంద్, కె.రాజబాబు, డి.దేముడు, బిఎమ్మల్ నాయుడు, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీలోకి 64 పంచాయతీలు

ప్రస్తుత పన్నులే మరో పదేళ్లు ఉండేలా ప్రతిపాదన
భోగాపురం ఎయిర్ పోర్టుతో శరవేగంగా అభివృద్ధి
గ్రామీణ ప్రాంత ముఖ్య నేతలతో
భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - భీమిలి: నగరాన్ని ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు జీవీఎంసీలో విలీనం కావడం వల్ల త్వరితగతిన అభివృద్ధి చెందడానికి అవ కాశముంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తు తమున్న పన్నులే పదేళ్ల పాటు కొనసాగించేలా చూడాలని ప్రతిపాదిస్తామని ఆయన పేర్కొన్నారు. జీవీఎంసీలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల విలీన ప్రతిపాదనపై భీమిలిలోని క్యాంప్ కార్యాల యంలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో గంటా మంగళవారం సమావేశమై మాట్లాడారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతాలన్నీ శరవేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భీమిలిలోని మూడు ప్రధాన రోడ్లను కూడా విస్తరిస్తున్నామన్నారు. జీవీఎంసీ చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల పట్టణీకరణ అత్యావశ్యకమని అభిప్రాయపడ్డారు. విలీనం తర్వాత భూముల విలువలు కూడా పెరుగుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లను ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలను ఆయా కార్పొరేషన్లలో విలీనం చేయాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని, ఇది ఒక్క జీవీఎంసీకే పరిమితం కాదని వివరించారు. ఈ ప్రక్రియ సామరస్యంగా పూర్తి కావాల న్నది తన అభిమతమని, అందుకే స్థానిక నాయకుల అభిప్రాయాలు తీసు కున్న తర్వాతే ప్రభుత్వం తరపున అధికారిక నిర్ణయం వెలువరించాలని మున్సిపల్ మంత్రి పి.నారాయణకు సూచించానని చెప్పారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విడివిడిగా సమావేశమై అభిప్రా యాలను తెలుసుకున్నారు. జీవీఎంసీలో విలీనానికి వీరంతా సూత్ర ప్రాయంగా అంగీకరించారు.

విలీన ప్రతిపాదనతో ఆనందపురంలోని 26 పంచాయతీలు, పద్మనాభంలోని 22 పంచాయతీలు, భీమిలి రూరల్‌లోని 16 పంచాయతీలు జీవీఎంసీలో భాగం కానున్నాయి. కార్యక్రమంలో కూటమి నాయకులు కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, గాడు వెంకటప్పుడు, డి.ఎ.ఎన్.రాజు, గంటా నూకరాజు, దాము, గోపీరాజు, నాగు, శ్రీనివాస్, బి.ఆర్.బి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వరద బాదితులకు పులిహోర ప్యాకెట్లు

విశాలాంధ్ర - సింహాచలం: రాష్ట్ర దేవదాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి రెండవ తేదీ రాత్రి 20 వేలు, 3వ తేది ఉదయం 10 వేల పులిహెూర ప్యాకెట్లు విజయవాడ వరద బాధితులకు పంపడ మైంది. కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో స్వయంగా దగ్గరుండి తయారైన పులిహోరను రుచిని పరిశీ లించి తదుపరి ప్యాకింగ్ చేయించి విజయవాడకు వరద బాధి తుల సహాయార్థం ఈవో శ్రీనివాసమూర్తి బృందంపంపించారు.

సాంబమూర్తి సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - ఆనందపురం: పదవీ విరమణ చేసిన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి సేవలు స్ఫూర్తి దాయకం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. మంగళవారం జరిగిన సాంబమూర్తి పదవీ విరమణ సన్మాన సభకు ఆయన హాజరై మాట్లాడారు. వైద్య రంగంలో సీనియర్ల సేవలు ఈ సమయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మార్గ నిర్దేశం అని ఆయన అన్నారు. సీనియర్ల పనితీరు గమనించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమావతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సమత, డాక్టర్ అప్పారావు, డాక్టర్ జగదీష్, వైద్యాధికారులు డాక్టర్ ఎం.గంగు నాయుడు, డాక్టర్ షహనాజ్ సాధియా, డాక్టర్ స్వప్న, డాక్టర్ శోభారాణి, డాక్టర్ కల్యాణి పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE V ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) VIJAYAWADA

O.S.No.1080/2023

Between:
M/s J.P Papers, Registered Business Firm, proprietor, Smt. Aarthi Jaju. Rep., by her GPA holder Mahesh Kumar Jaju - Plaintiff
And
RPG INDUSTRIES, A proprietary Concern, Represented by its Proprietor, Sanjay kumar Goyal - Defendant

SUMMON TO DEFENDANT

RPG INDUSTRIES, A proprietary Concern, Represented., by its Proprietor, Sanjay kumar Goyal, Office at PLOT NO.65, Industrial Park, Aganampudi Village, Visakhapatnam Dist.,

Please take notice that the above named plaintiff has filed a suit against you and the Hon'ble court has ordered you to appear and submit your objections if any by way of this paper publication on **09-09-2024.** Hence you are directed to appear on **09-09-2024** in person or by a pleader before the above mentioned Court at **10-30 A.M** failing which the suit will be decided in your absence.

Hearing Date: 09-09-2024.
BY ORDER OF THE HON'BLE V ADDL., CIVIL JUDGE, (JUNIOR DIVISION) VIJAYAWADA

T. SIVA RAMA KRISHNA PRASAD
BL, MA (ENG), H.R.M,
ADVOCATE for Plaintiff,
D-5-3, My Home Complex MACHAVARAM, VIJAYAWADA-520004 , M:9346655045
Visakhapatnam, Date:03-09-2024.

మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడుదాం

ఏఐటీయూసీ ర్యాలీకి సీఐటీయూ సంఘీభావం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరకేయస్వీ కుమార్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగింపు రోజు మంగళవారం సరస్వతి పార్క్ నుంచి ప్రారంభమైన కార్మిక ప్రదర్శనకు సీఐటీయూ విశాఖ జిల్లా కమిటీ తరపున దాబాగార్డెన్స్ బాటా షోరూం వద్ద పువ్వులు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వద్ద నుండి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెడుతుందని విమర్శించారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా ప్రైవేటుపరం చేయడానికి పూనుకుందని అన్నారు. గత 1300 రోజుల నుంచి విశాఖపట్నంలో, రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలకు అతీతంగా అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వలన ఇప్పటివరకు ఒక్క శాతాన్ని కూడా ప్రైవేటీకరణ చేయలేకపోయింది అన్నారు. ఇదే ఐకమత్యంతో పట్టుదలతో భవిష్యత్తులో కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని, ఐక్య పోరాటాలకు సిఐటియు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.జగన్, జోతేశ్వరరావు, పి.మణి, రాజు, సుబ్బారావు, కృష్ణ, తులసేరాం, అప్పలరాజు, పోలేశ్వరావు, నూకరాజు, నాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర - పద్మనాభం: ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ రెడ్డిపల్లి గ్రామంలో ఆకస్మిక పర్యటన చేపట్టారు. రెడ్డిపల్లిలో సర్వే నెంబర్ 92,93లో ఉన్న 2.60 ఎకరాల ఇనాం భూమిని జిరాయితీ భూమిగా మార్చడం కోసం దరఖాస్తు రైతులు చేసుకున్నారని, క్షేత్రస్థాయిలో సదరు భూమిని పరిశీలించి తగు చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధి కారులకు నివేదిక పంపనన్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇటీవల కురిసిన తుఫాన్ వర్షానికి ఏమైనా నష్టం జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే రెవెన్యూ కార్యకలాపాలు అమలు తీరుపై ఆరా తీశారు. అలాగే పలు రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కే.ఆనంద్ కుమార్, డిటి యోగి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
M.O.P.174/2024

Between:
Phoebe Amruthavalli Mrudubhasini Mylapalli & 2 others ...Petitioners
And
Sri Jakkana Srinivas & 5 others ...Respondents

NOTICE

To,
R-1: Sri Jakkana Srinivas
S/o. Tatababu, (Driver cum Owner of Car AP31TV 6136) R/at D.No.36-92-202/9/1, A.S.R.R. Nagar, Barma Camp, Kancharapalem, Visakhapatnam.
R-4: Veeramachaneni Satya Kamalanjani, W/o. Rajeswara Rao (Owner of Bus AP 31TG 4848) R/at D.No.5-157, Saradha Nagar, Kothuru, Anakapalli, Visakhapatnam.

Whereas the above named petitioners has instituted a Motor Accident case against you for the petition claim, you are hereby summoned to appear in the Court in person or by a pleader duly instructed and able to answer all material question relating to the petition or who shall or who shall be accompanied by some person able to answer all such question on the **26-09-2024 at 10:30 A.M.** in the forenoon to answer the claim and at the day fixed for your appearance in default of your appearance on that day and hour before mentioned the case will be heard and determined in your absence.

S.S. SHARMA, Advocate
Visakhapatnam, **Cell: 9849116584**

పర్యావరణ హితంగా జీవిద్దాం

-- గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పర్యావరణ హితంగా జీవిద్దాం, మట్టితో చేసిన గణపతిని పూజించుదాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఆళ్వార్ దాస్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ లోని ఎన్‌విపి లా కాలేజీ, సిమ్స్, సిఎంటి విద్యా సంస్థల్లో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశానుసారం నగరంలోని 30 విద్యా సంస్థల్లో మట్టి వినాయక ప్రతిమలు విద్యార్థులతో తయారు చేసిన అనంతరం అవగాహన కల్పించామన్నారు. రాబోయే వినాయక చవితికి మట్టి గణపతి బొమ్మలు పూజించుదాం అని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆళ్వార్ దాస్ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికా దాస్, ఎస్ వి పి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అలోక్ చంద్రుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూపం,సిఎంటి బిజినెస్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ అర్చన, ఎస్ ఐ ఎం ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లారెన్స్, డైరెక్టర్

డాక్టర్ సాయిప్రసాంత్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ కోఆర్డినేటర్లు జెనపరెడ్డి రవితేజ, ఐ.కృష్ణ కుమారి, జి ఎన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు 'శ్రేయ ఫౌండేషన్' సహాయం

విశాలాంధ్ర/విశాఖపట్నం: సామాజిక బాధ్యతను తమ కర్తవ్యంగా భావించిన 'శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీలు' ఔదార్యం చూపించాయి. కస్టమర్లు, ఉద్యోగులకు వెన్నుదన్నుగా నిలిచాయి. ఈ మేరకు ముంబైలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిరచారు. శ్రేయ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా కస్టమర్లు, ఆర్థికంగా వెనుకబడిన ఉద్యోగులకు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శ్రేయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ హేమంత్ కుమార్ రాయ్ మాట్లాడుతూ ప్రధానంగా నాలుగు ప్రోగ్రామ్‌ల ద్వారా సేవ చేసేందుకు ముందుకు వచ్చామన్నారు. కంపెనీ ప్రవేశ పెట్టిన నాలుగు ప్రోగ్రామ్‌లలో ఒకటోది బిల్డింగ్ మెటీరియల్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం అన్నారు. ఆర్థికంగా వెనుకబడి సొంత ఇంటి కోసం కలలు కనే వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యమన్నారు. రెండోది చైల్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ అన్నారు. దీని కింద ఎల్కేజీ నుంచి 12వ తరగతి వరకు నిరుపేదల్కెన పిల్లల విద్యా ఖర్చులను శ్రేయ ఫౌండేషన్ భరిస్తుందన్నారు. మూడోది ఉన్నత విద్యా కార్యక్రమం అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అభ్యసించడంలో సహాయపడేందుకు ఈ ప్రోగ్రామ్ రూపొందించబడిరదని తెలిపారు. నాలుగోది గర్ల్స్ మ్యారేజ్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం కింద వెనుకబడిన బాలికల వివాహాలకు మద్దతు ఇస్తుందన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ "జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' ప్రారంభం

విశాలాంధ్ర/విశాఖపట్నం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్‌కు ముందు కస్టమర్లకు సులభంగా మరియు సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. శ్రీరామ్ ఫైనాన్స్, ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడు తుంది. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లోని 304 శాఖల్లో 184 శాఖలు గోల్డ్ లోన్‌లను అందిస్తున్నాయి. క్యూ1 ఎఫ్ వై25 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం ఏయుఎం రూ.22,198.21 కోట్లు అందులో రూ.1,273.26 కోట్లు గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో నుండి వచ్చాయని శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎలిజబెత్ వెంకటరామన్ తెలిపారు.

గణేష చవితి సందర్భంగా అమేజాన్ ఇండియాలో ప్రత్యేక స్టోర్

విశాలాంధ్ర - విశాఖపట్నం: గణేష్ చతుర్థి స్టోర్ ప్రారంభో త్సవంతో పండగల సందర్భంగా అమేజాన్ ఇండియాలో విస్తృత శ్రేణి ఉత్పత్తులు డీల్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. భారతదేశంవ్యాప్తంగా గణేష్ చతుర్థి స్టోర్స్ సంప్రదాయబద్ధమైన వస్తువుల నుండి ఆధునిక గాడ్జెట్స్ వరకు అన్ని పండగల అవసరాలకు సేవలు అందిస్తుందన్నారు. సెప్టెంబర్ 07 వరకు లైవ్ లో ఉంటుందని, అమెజాన్ డాట్ ఇన్‌లో గణేష చతుర్థి స్టోర్ సూక్ష్మంగా రూపొందించబడిన గణేషుని విగ్రహాలు పూజా అవసరాలు, సంప్రదాయబద్ధమైన మిఠాయిలు, పండగల దుస్తులు, హోమ్ డెకార్, సరికొత్త ఎలక్ట్రోనిక్స్ వరకు విస్తృతమైన ఉత్పత్తి శ్రేణిని కలిగి ఉందన్నారు. కస్టమర్లు అన్ని శ్రేణులలో ఉత్తేజభరితమైన ఆఫర్లు పొందగలరని చెప్పారు.

సెప్టెంబర్ 11న సీయూవీ ఎంజి విండ్సర్ విడుదల

విశాలాంధ్ర- విశాఖపట్నం: జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా నుంచి సరికొత్త ఎంజి విండ్సర్ భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ సీయూవీ యొక్క 'ఏరోగ్లైడ్' డిజైన్ ను వీడియో ద్వారా ఈ రోజు విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆ స్టోర్ ప్రతినిధి మాట్లాడుతూ ఈ వాహనాన్ని సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ అత్యంత ఆధునికమైన డిజైన్ గొప్ప కళాపనితనంతో నిరంతరంగా ఆధునిక ఏరో డైనమిక్స్‌తో సమీకృతం చెందుతుందన్నారు. డ్రైవింగ్ అనుభవాన్ని సౌకర్యం ఉత్తమదనం యొక్క మరొక స్థాయికి తీసుకు వెళ్తుందన్నారు. వ్యాపార తరగతి ప్రయాణానికి చిహ్నంగా నిలు స్తుందని, ద ఏరో గ్లైడ్ డిజైన్ ఏరోడైనమిక్ శ్రేష్టత ఉంటుందన్నారు. ఎంజి విండ్సర్ లో చేసే ప్రతి ప్రయాణం విలాసవంతంగా ఉన్నంత సాఫీగా ఉండేలా నిర్ధారించడానికి ఖచ్చితంగా రూపొందించ బడిందని చెప్పారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు డ్రైవర్లతో సహా ఒక క్లీనర్ మృతి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం - పెందుర్తి రోడ్డులో ఆనందపురం బ్రిడ్జి పైన మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు లారీల డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందగా క్లీనర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తూర్పుగోదావరి జిల్లా ఆక్వాడ్ నుండి చేపలుతో వస్తున్న లారీ ఆనందపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపానికి వచ్చేసరికి డ్రైవర్ నిద్ర మత్తులో డివైడర్‌ను ఢీకొని ఎదురుగా రాయగడ జెకె పేపర్ మిల్ నుండి హైదరాబాద్ కాగజ్ నగర్ వెళ్తున్న మరో లారీని అదుపు తప్పి ఢీకొనడంతో రెండు లారీల డ్రైవర్లు తీవ్ర గాయాలై అక్కడకక్కడే మృతి చెందారు. చేపల లోడుతో ఒరిస్సా, బోనా పూర్‌కు చెందిన లారీ డ్రైవర్ భాస్కర్ (44) పేపర్ లోడ్ రాయగడ, జిముడు పేటకు చెందిన వన్నెల గౌరీ శంకర్ (36) తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. చేపల్లోడు లారీ క్లీనర్ ప్రధాన్ (42) కు తీవ్ర గాయాలుకాగా చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో క్లీనర్ ఢిల్లీ శ్వరరావు (39) స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను, మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. కేసును సీఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎస్సై గంట్యాడ సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి సబ్ డివిజన్‌లో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. ఏవో వ్యవసాయ శాఖ విశాఖపట్నం జిల్లా అగ్రికల్చర్ సంచాలకులు అప్పలస్వామి, భీమిలి సబ్ డివిజన్ వ్యవసాయ ఉపసంచాలకు విజయ ప్రసాద్, డిఆర్‌సి వ్యవసాయ ఉపసంచాలకులు సుబ్రహ్మణ్యం, హరికృష్ణ, వ్యవసాయాధికారి సురేష్, భీమిలి వ్యవసాయ అధికారి శివ కోమలి తదితరులు వరిపొలాలను సందర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వి ఏ ఏ రేఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: విశాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆనందపురం మండలం గంభీరం అక్షయపాత్ర వంట శాలలో టచ్ స్టోన్

చారిటీస్ ఆధ్వర్యంలో విజయవాడ ముంపు ప్రాంత ప్రజలకు మంగళవారం ఆహార పొట్లాలు తయారు చేశారు. అక్షయపాత్ర ఫౌండేషన్ కంచరపాలెం వంటసాల నుండి 20 వేలు పులిహార పొట్లాలు, గంభీరం వంటసాల నుండి 10 వేలు పులిహార పొట్లాలు వైజాగ్ వాలంటీర్స్ సహకారంతో ప్యాకింగ్ చేయడం జరిగిందని వైజాగ్ వాలంటీర్స్ హరే కృష్ణ భక్తులకు డాక్టర్ నిష్కించిన భక్తదాస కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యానికి ఫాబ్ సహాయం

విశాలాంధ్ర - భీమిలి: గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన షేక్ అబ్దుల్ గఫూర్ వైద్యానికి ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) పదివేల రూపాయల ధన సహాయం అందజేశారు. బోయపాలెం దగ్గర బైక్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో తలకు గాయం తగిలి మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షేక్ అబ్దుల్ గఫూర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగు లేదన్న విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు తక్షణమే స్పందించి బాధితుడి తల్లికి పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, విజ్ఞపు

వరద సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ బృందం విజయవాడకు పయనం

- జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ బృందం విజయవాడకు తనతోపాటూ ప్రయాణించడం జరిగినదని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వరద సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ కమిషనర్‌తోపాటు అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ పయనం అయ్యామని ఆయన తెలిపారు. అలాగే సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ నుండి పర్యవేక్షక ఇంజినీరు, ముగ్గురు కార్యనిర్వాహక ఇంజినీర్లు, ముగ్గురు ఉపకార్య నిర్వహక ఇంజినీర్లు, 8 మంది సహాయక ఇంజినీర్లుతో కూడిన బృందం, 07 తాగునీటి ట్యాంకర్ లారీలు, నీటి పంపింగ్ మిషనరీతో పాటు వెళ్లడం జరిగినదని, అలాగే ఇద్దరు సహాయక వైద్యాధికారులు, 16 మంది శానిటరీ ఇన్స్పెక్టర్లు, విధులకు కావాల్సిన పరికరాలు, రెయిన్ కోట్లు,

పనిముట్లతో 1400 మంది పారిశుద్ధ్య కార్మికులు, 29 బస్సుల్లో విజయ వాడకు ప్రయాణించడం జరిగినదని కమీషనరు తెలిపారు.

కన్నీటి వరదకు కారకులెవరు?

రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు సృష్టిస్తున్న బీభత్సం ఊహకు అందనంతగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమయంలో యావత్ సమాజం ఆపన్నులకు అండగా నిలబడడం సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. విజయవాడలో 3 లక్షల మందిని అష్ట కష్టాలు పాలు చేసిన బుడమేరు వాగు, ప్రస్తుతం విలయ తీవ్రత ఇటీవల కాలంలో ఎన్నడూ చూడనిదన్న అనుభవజ్ఞులు, సీనియర్ సిటిజన్ల మాటలు ఆలోచింపదగినవని వెల్లడించారు. విచ్చలవిడి ప్రకృతి విధ్వంసం, పర్యావరణ సమతుల్యం కాపాడటంపై పాలకులు దృష్టి లేకపోవడం, నీటి వనరుల నిర్వహణలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుందని వాపోయారు. పారిస్, లండన్,న్యూయార్క్,సిడ్నీ, బెర్లిన్ వంటి నగరాల్లో ఎన్నో నగరాలు నదీమ తల్లుల ఒడిలోనే ఉన్నాయని, వరదల కారణంగా అక్కడ కన్నీటి గంగలు పొంగినట్లు విన్నామా అని ప్రశ్నించారు. మన పట్టణ భారత మెందుకు ఈ భాగ్యానికి నోచుకోలేదని, దీనిపై నగర విపత్తుల నిర్వహణ కమిటీ 2015లో నిర్దిష్టంగా సూచనలు చేసినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ వయసులో కూడా చాలా బాగా పనిచేస్తున్నారని, సార్ మీరైనా ఈసారి జల వనరుల ఆక్రమణలు, మురుగునీటి పారుదల వ్యవస్థలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేసారు. బాదితులకు తాత్కాలిక సాయంతో సరిపెట్టకుండా వరదల నియంత్రణకు ప్రభుత్వాలు శాశ్వత చర్యలు తీసుకుంటేనే నగరాలు జీవకళను సంతరించుకుంటాయని పేర్కొన్నారు. కేంద్రంతో మాట్లాడి జాతీయ విప త్తుగా ప్రకటింప చేయాలని, అధికార, ప్రతిపక్షాలు ఇప్పుడు విమర్శిం చుకునే కంటే రాష్ట్ర పరిస్థితిని గుర్తించుకొని అందరూ కలిసి అవసరమైన సహకారాలు అందించుకోవాలని మూల వెంకటరావు విజ్ఞప్తి చేసారు.

పిల్లలపై శారీరక దండనలు సరైనవి కాదు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో దండనలు పేరుతో వివిధ యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలల్లో శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడుతున్న అంశాలు కోకొల్లలుగా దర్శనమిస్తుండడం బాలల హక్కుల ఉల్లంఘనేనని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,జిల్లా విద్యాశాఖలు సంయుక్తంగా బాలల హక్కుల పరిరక్షణలో ప్రైవేటు పాఠశాలల పాత్రపై మంగళవారం వేపగుంటలో గల బాలాజీ హైఫీల్డ్ పాఠశాల సమావేశ మందిరంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఖలీషా బేగం సమన్వయ కర్తగా,పెందుర్తి మండల విద్యాఖాధికారి తాళ్లూరి మధుమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సదస్సునుద్దేశించి ముఖ్య అతిథిగా హాజరైన సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు ఏకైక లక్ష్య సాధనలో భాగంగా,పాఠశాలల్లో విద్యార్థులపై శారీరక దాడులు,దండనలు రూపుమాపేందుకు గ్రామస్థాయి నుండే వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ అవ్ హెరాల్డ్ జి.డేవిడ్ రాజు,గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ చైర్మెన్ ఉమా రాజ్‌లు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా అన్ని పాఠశాలల్లో బాలల హక్కులు, వారి పరిరక్షణ, సమస్యలుపైనా, వక్తృత్వ పోటీలు, పాఠశాలల్లో వివిధ అవగాహనా

బోర్డులు ఏర్పాటు, ర్యాలీలు, వివిధ రంగాల వైద్య, సమాజ ప్రభావిత నిపుణులతో ముఖాముఖి కార్యక్రమాలు ఏర్పాటుతో చక్కని పిల్లల సమాజాన్ని చూడగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, ఐ.సి.డి.ఎస్.చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ డి.నీలవేణి, బాలాజీ హైఫీల్డ్ స్కూల్ మేకా మదనమాల,చైల్డ్ సైకాలజిస్ట్ మంత్రి వంశీ, ఐ.సి.పి.యు. ప్రతినిధులు బి.శకుంతల, పి.ఓ.ఐ. సి.మమత, స్వాంతన సంస్థ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ సి.హెచ్.ఝాన్సిలక్ష్మీ, స్నేహారెడ్డి, వివిధ వార్డుల మహిళా సంరక్షణ, ఆరోగ్య కార్యదర్శులు, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్ళు, సీఆర్ఎంటిలు పాల్గొన్నారు.

నర్సులు సేవలు మరవలేనివి

కేజిహెచ్ సూపరింటెండెంట్ శివానంద

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 39వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవలు (ఆగస్ట్ 25 నుండి సెప్టెంబర్ 8 వరకు)లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వీ మీనాక్షి అధ్యక్షతన కింగ్ జార్జి హాస్పిటల్ మీటింగ్ హాల్‌లో ముఖ్య అతిథిగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద హాజరు కాగా, నర్సింగ్ స్టాఫ్ శిక్షణ పొందుతున్న నర్సింగ్ విద్యార్థులకు నేత్ర దానం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం కే జీ హెచ్ లో నిర్వహించడం ప్రశంసించదగినది అని నర్సులకు మాత్రమే కాకుండా కేజీహెచ్‌లో ఉన్న డాక్టర్స్ అందరికీ ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుంది అని సూచించారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ వీ మీనాక్షి ఈ 15 రోజులు కూడా అనేక ప్రదేశాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే జీ

హెచ్ సీ ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ ధవళ భాస్కరావు, నర్సింగ్ సూపరింటెండెంట్‌లు, పద్మావతి, కుమారి కల్పనా మౌళి, పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ లు ఎం ఉమా శ్రీనివాస్ , ఆర్ సురేష్, మోహిస్ ఐ బ్యాంకు టీమ్, ఐ డొనేషన్ కౌన్సిలర్ లు సుజాత, పూర్ణిమ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

క్రిమి సంహారక మందులు

వినియోగిస్తే చర్యలు

ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు హెచ్చరిక

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో విక్రయిస్తున్న పండ్లు, ఆకు కూరలు, కూరగాయలలో మోతాదుకు మించి క్రిమి సంహారక మందులను వాడినట్లు నిర్ధారణ అయితే ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించబడు తుందని ఆహార భద్రత అధికారి జి.వి.అప్పారావు విక్రయకేంద్రాల యజమానులను హెచ్చరించారు. ఆహార పరిరక్షణ, ప్రమాణాల చట్టం 2006 లోని సెక్షన్ 59 ప్రకారం ఈ చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళ వారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు. విశాఖ సిటీ పరిధిలోని రైతుబజార్లు, ప్యూర్ ఓ నాచురల్, రిలయన్స్, స్పెన్సర్స్, మోర్ తదితర సూపర్ మార్కెట్లలో విక్రయిస్తున్న కూరగాయలు, ఆకుకూరలు, పండ్లలో విచ్చలవిడిగా పురుగుల మందులను జల్లుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. జాతీయ ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం పై తెలిపిన సూపర్ బజార్లలో ఆకస్మిక తనిఖీ చేసి 34 శాంపిళ్లను ఫుడ్ ల్యాబ్ కి పంపినట్లు చెప్పారు.ల్యాబ్ రిపోర్టులో మోతా దుకు మించి క్రిమి సంహారక మందులను వాడినట్లు నిర్ధారణ అయితే జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతోందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.